# మౌలిక సౌకర్యాల కల్పనకు సండ్ర కృషి





తల్లాడ: మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, సత్తుపల్లి రూరల్: పార్టీలో చేరిన వారితో సండ్ర , వేంసూరు: మర్లపాడు గ్రామంలో..

తల్లాడ, నవంబర్16: మండలంలో మౌలిక సౌకర్యాల కల్పనకు సండ్ర వెంకటవీరయ్య ఎంతో కృషి చేశారని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తల్లాడ పట్టణం, పినపాక, ముద్దునూరు, కలకొడిమ, బస్వాపురం గ్రామంలో బండి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రయోజనం పొందేలా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, సర్పంచ్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు గుండ్ల వెంకటి, వజ్రాల రామిరెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, నాయకులు ఎస్‌కే యూసూఫ్, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కోడూరి వీరకృష్ణ, జీవీఆర్, గుండ్ల నాగయయ్య తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లి, నవంబర్ 16: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ గురువారం సండ్ర సతీమణి మహాలక్ష్మి పట్టణంలోని మెయిన్ రోడ్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మచైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు అమరవరపు విజయనిర్మల, రూత్ క్రిష్టియానా పాల్గొన్నారు.

**కొత్తూరులో..**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 16: సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని కొత్తూరులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందంజలో సండ్ర నిలిపారని, ఇప్పటికే రూ.వెయ్యి కోట్ల నిధులతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశారని, మరోసారి గెలిస్తే అభివృద్ధి అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం, ఒగ్గు జగ్గారెడ్డి, దేశిరెడ్డి కృష్ణారెడ్డి, భీమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మందపాటి సోమిరెడ్డి, ఐనంపూడి సత్యనారాయణ, జగ్గవరపు వెంకటరెడ్డి, గొర్లమారి సంజీవరెడ్డి, బాలమర్తి వేణు, కొలికపోగు ప్రసాద్, షేక్ ఖాసీమ్, టెంట్‌హౌస్ రవి, ఐనంపూడి రవి, కొండూరి ప్రతాప్ పాల్గొన్నారు.



తల్లాడ: ఇస్త్రీ చేస్తున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

**సిద్ధారంలో 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 16: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన మండలంలోని సిద్ధారం గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన 20 కుటుంబాలు బుధవారం రాత్రి సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సిద్ధనబోయిన సత్యనారాయణ, లక్ష్మి, తోటకూర నారమ్మ, రాయిని జయమ్మ, వాసం సీతారావమ్మ, యలగం రాములు, రాయిని రాములు, పిచ్చయ్య, మోరంపూడి ప్రసాద్, మోరంపూడి ప్రభాకర్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**మర్లపాడులో..**

వేంసూరు, నవంబర్16: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలోని మర్లపాడు గ్రామంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎంతో కృషి చేశారని, ఆయనను ప్రజలు ఆశీర్వదించి నాల్గో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శాంతినగర్‌లో..**



కల్లూరు: శాంతినగర్‌లో ప్రచారం చేస్తున్న సండ్ర తనయులు భార్గవ్, తేజ

కల్లూరు, నవంబర్ 16: కల్లూరులోని శాంతినగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తనయులు భార్గవ్, తేజ గురువారం సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ఇప్పటికే మూడుసార్లు సండ్రను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించారని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్, నాల్గోసారి సండ్రను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శాంతినగర్ వాసులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల ఖర్చు సమర్పించాలి

సత్తుపల్లి, నవంబర్ 16: సత్తుపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులను నిర్ణీత నమూనాలో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు దఫాలుగా ఈ ఎన్నికల వ్యయ ఖర్చులను సమర్పించాలని, మొదటి విడత 17వ తేదీ, 2వ విడత 22వ తేదీ, మూడవ విడత 27 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల పరిశీలకులకు సమర్పించాలన్నారు.

## ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ చేరాలి

సత్తుపల్లి, నవంబర్ 16: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు స్లిప్‌ల ప్రతి ఓటరు అందజేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి అన్నారు. గురువారం పట్టణంలోని పాతసెంటర్‌లో పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఎల్‌వోలు వారం లోపులో ఓటరు స్లిప్‌ల పంపిణీ పూర్తికావాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేశ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ పదునెట్టాంబడిపై హైడ్రాలిక్ రూఫ్

సత్తుపల్లి, నవంబర్ 16: పట్టణ శివారులోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ పదునెట్టాంబడి (18 మెట్లు) వర్షాలకు తడవకుండా రూ.70లక్షలతో హైడ్రాలిక్ రూఫ్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దోసపాటి అమరలింగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రూఫ్ వర్షం పడినప్పుడు మూసేవిధంగా, వర్షం లేనప్పుడు తీసేవిధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన విశ్వసముద్ర అనే కంపెనీ ఈ ఖర్చును భరిస్తుందని, ఈ డిజైన్‌ను చెన్నైకు చెందిన ఓ సివిల్ ఇంజినీరింగ్ కంపెనీ తయారుచేసిందన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తిచేయనున్నట్లు ఆయన తెలిపారు.

## బస్వాపురంలో అయ్యప్ప మహాపడిపూజ



పడిని వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

తల్లాడ, నవంబర్16: మండలంలోని బస్వాపురం గ్రామంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన కొండపల్లి రమేశ్, సునీత దంపతులచే సగ్గుర్తి కరుణాకర్‌గురుస్వామి, సత్తెనపల్లి గిరిగురుస్వామి, ఎర్రబోయినపల్లి వాస్తవ్యులు ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. తొలుత వేదమంత్రోచ్చారణలతో పలురకాల ఫలరసాలు, రంగురంగుల పువ్వులతో స్వామికి అభిషేకం చేశారు. కోదండ గజ్జల శ్రీనుస్వామి గానాలతో, నృత్యాలతో స్వాములు పులకించిపోయారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మణికంఠలు, కన్నెస్వాములు, భవానీలు, గోవిందస్వాములు, ఆంజనేయ మాలధారులు, మహిళలు పాల్గొన్నారు.

# రూ.వెయ్యి కోట్లతో సత్తుపల్లి అభివృద్ధి

- క్రిస్మస్‌లోగా ప్రతి ఎస్సీ కుటుంబానికి దళితబంధు వర్తింపు
- సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టో మేలు
- విలేకరుల సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి, నవంబర్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ సహకారాలతో రూ.1000 కోట్ల నిధులు తెచ్చి సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. క్రిస్మస్‌లోగా నియోజకవర్గంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికీ దళితబంధు పథకాన్ని అమలుచేస్తామని అన్నారు. వేంసూరు మండలం అమ్మపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డితో ఆయన మాట్లాడారు. ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇటీవల సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను అమలు చేస్తామని, దీంతో అన్ని వర్గాల ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. ఖమ్మం తర్వాత ఆ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న పట్టణం సత్తుపల్లి మాత్రమేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 2,750 మంది యాదవ కుటుంబాలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తామన్నారు. బుగ్గపాడులో ఫుడ్‌పార్కును త్వరితగతిన పూర్తిచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. కల్లూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తామని అన్నారు. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి వితరణతో నూతన బస్టాండ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సత్తుపల్లిలో రూ.35 కోట్లతో 100 బెడ్ల ఆసుపత్రి, రూ.2 కోట్లతో షాదీఖానా, రూ.2 కోట్లతో చాకలి ఐలమ్మ భవనం, క్రైస్తవ భవనం, వివిధ సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను గెలిపించి సత్తుపల్లి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలంతా మరో పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి, నవంబర్16: తరతరాలుగా మాదిగలకు కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేస్తున్నదని, అందుకు నిదర్శనమే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు స్థానాలు మాల సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందని సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. గురు వారం స్థానిక సప్తపది ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించకపోవడం మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో నా గెలుపునకు నాకు తోడుగా లక్ష్మణుడి పాత్ర పోషించాలని కోరారు. సుధాకర్ తనకు సోదరుడితో సమానమని, 5 వేల మంది అనుచరులతో సుధాకర్ దంపతులు తనకు మద్దతుగా రావడం కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సుధాకర్‌కు తీవ్ర అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు సముచిత స్థానం లేదని, కానీ బీఆర్ఎస్ పార్టీలో సుధాకర్‌ను అన్ని విధాలుగా చూసుకుంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సుధాకర్‌కు మంచి ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందని మాదిగలకు భరోసా ఇచ్చారు. సమావేశంలో నాయకులు మాగంటి శ్రీనివాసరావు, యంగల సురేశ్, ముల్లంగి రమేశ్, వేముల మురళీ, కొండెగట్ల మహేశ్, ఎక్కిరాల రవి, ఆదూరి దాసు, యంగల వెంకటేశ్వరరావు, గొల్లమందల శేషగిరిరావు, నడ్డి రాంబాబు, వేముల సీతారాములు, ఇనపనూరి శ్రీనివాస్, ఇనుపనూరి ఉదయ్, ఖమ్మంపాటి కాంతారావు, ప్రసాద్, జొన్నలగడ్డ శ్రీనివాస్, జొన్నలగడ్డ గోపాలస్వామి, నూతనకల్ ఏసోబు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 16: ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వేంసూరు మండలం నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన పుచ్చా ప్రసాద్ (25) పెయింటింగ్ పని నిమిత్తం సత్తుపల్లి వచ్చి తిరిగి ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళ్లే క్రమంలో రేజర్ల సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య శిరీష, కుమార్తె నాగవర్షిణి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.